ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని గుర్తించాలి

కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న ఎస్పీ

కామారెడ్డి, మార్చి 27 : జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంను ఎస్పీ రాజేశ్ చంద్ర గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి ఈ చలాన్ విధించాలని సూచించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలన్నీ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానం చేసినట్లు చెప్పారు. ఈ కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిని గుర్తించి జరిమానా విధించనున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.

తరస్కరణకు గురతున్న దరఖాస్తులు

కామారెడ్డి, మార్చి 27 : రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల్లో అయోమయం నెలకొందని, దీనిని పరిష్కరించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ విక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల స్వయం ఉపాధి నిమిత్తం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో సాంకేతిక సమస్యలతో చాలా మంది అర్జీదారులు అయోమయంలో ఉన్నారని అన్నారు. లబ్ధి పొందని వారికి సైతం ఇది వరకు దరఖాస్తు చేసుకున్న బెనిఫిషరి నంబర్ వచ్చి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి గత పథకంలో లబ్ధి పొందని వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ నాయక్ పాల్గొన్నారు.

దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

కాయకల్ప బృందం సభ్యులతో దవాఖాన సిబ్బంది

బాన్సువాడ, మార్చి 27 : పట్టణంలోని వంద పడకల మాతా శిశు దవాఖానను కాయకల్ప బృందం సభ్యులు గురువారం సందర్శించారు. దవాఖానలో రోగుల వార్డులు, ఆపరేషన్ థియేటర్, చెత్త నిర్వహణ, పరిసరాల శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. లేబర్ రూం, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి రోగులతో మాట్లాడి వివరాలను సేకరించారు. కాయకల్ప బృందం సభ్యులకు దవాఖాన డీసీహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాయకల్ప బృందం సభ్యులు డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ మోహన్ రెడ్డి, వైద్యులు నీనా ఐసీఎన్, ఫిజియోథెరపిస్టు దీప్తి, క్వాలిటీ కంట్రోల్ ఇన్‌చార్జి అమృత్‌లాల్, ఫార్మసిస్ట్ రాము, క్వాలిటీ మేనేజర్ వరప్రసాద్, దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ సుజాత, డాక్టర్ విజయ్ భాస్కర్, నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభలత, కృష్ణవేణి, ఆరోగ్య జ్యోతి, సుబ్బాయమ్మ, భవానీ, అమృత, బియాల, ఎల్జిబెత్, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కారు గొడవ.. ఒకరి ప్రాణం తీసింది

బీబీపేట్, (దోమకొండ), మార్చి 27: ఓ కారు విక్రయానికి సంబంధించి డబ్బుల విషయంలో జరిగిన గొడవ ఒకరి ప్రాణం తీసింది. ఈ ఘటన దోమకొండ మండలం చింతమాన్‌పల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్సై స్రవంతి గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ఈరబోయిన రమేశ్(35) కొన్ని రోజుల క్రితం ఒక కారును చింతమాన్‌పల్లి గ్రామానికి చెందిన పల్లె పోచయ్యకు విక్రయించాడు. బుధవారం రాత్రి పల్లె పోచయ్యకు, రమేశ్‌కు మధ్య కారు విక్రయానికి సంబంధించిన డబ్బుల విషయమై గొడవ జరిగింది. ఈ క్రమంలో రమేశ్‌పై పోచయ్యతోపాటు ఆయన సంబంధీకులు దాడిచేయగా తీవ్ర గాయాలయ్యాయి. రమేశ్‌ను కుటుంబీకులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 27: ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని గురువారం స్థానిక నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు వ్యాపారసంస్థలు తమ వ్యాపారంలో భాగంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లను వాడుతున్నారన్నారు. ప్లాస్టిక్ కవర్లను రద్దు చేసి ప్లాస్టిక్ రహిత ఎల్లారెడ్డిగా మార్చుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయిబాబు, లింగమయ్య, సాయికుమార్, భాను పాల్గొన్నారు.

రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలి

బుడ్మిలో ఆదాయ, వ్యయాలను వివరిస్తున్న కార్యదర్శి లక్ష్మయ్య

బాన్సువాడ రూరల్, మార్చి 27 : ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల పంట రుణమాఫీని ఏకకాలంలో ఇవ్వాలని, గంగా కావేరి ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని సభలో తీర్మానం చేశారు. బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలోని రైతువేదికలో బుడ్మి సొసైటీ మహాజన సభను సొసైటీ అధ్యక్షుడు గంగుల గంగారాం అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సహకారం సంఘం కార్యదర్శి లక్ష్మయ్య ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. రైతులు తమ అభిప్రాయాలను సభ దృష్టికి తీసుకొచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్, గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.ఉ

రైతులకు రుణమాఫీ చేయాలి

బాన్సువాడ టౌన్, మార్చి 27 : రైతులకు వెంటనే రూ. రెండు లక్షల రుణమాఫీ చేయాలని బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి కోరారు. బాన్సువాడ సహకార సంఘం కార్యాలయంలో మహాజన సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి నారాయణరెడ్డి ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. పాలక వర్గం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

బాన్సువాడ, మార్చి 27 : పట్టణంలో వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడూ చర్యలు చేపడుతున్నట్లు బాన్సువాడ ట్రాన్స్‌కో డీఈ గంగాధర్ తెలిపారు. పట్టణంలోని సాయికృపనగర్, బస్టాండ్ సమీపంలో ట్రాన్స్‌కో సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నూతనంగా వంద కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు రెండు, 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏడీ సంజీవ్ రావు, ట్రాన్స్‌కో పట్టణ ఏఈ సంతోష్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, లైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన ఉండాలి

క్షేత్ర పర్యటనలో ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు

లింగంపేటలోని నాగన్న బావి వద్ద చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఎల్లారెడ్డిరూరల్/లింగంపేట/బీబీపేట్/కామారెడ్డి రూరల్/ లింగంపేట(తాడ్వాయి), మార్చి 27: విద్యార్థులకు చదువుతో పాటు బాహ్య ప్రపంచంలోని ప్రతి విషయంపై అవగాహన ఉండాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గాంధీ అన్నారు. ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి గురువారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్షేత్ర పర్యటనలో భాగంగా రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం, తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల దేవాలయం, నెమ్లి సాయిబాబా ఆలయాలను సందర్శించామని పేర్కొన్నారు.

లింగంపేటలోని నాగన్న బావిని జిల్లాలోని చిన్న మల్లారెడ్డి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. బావి చరిత్రను విద్యార్థులకు వివరించారు. అలాగే మెదక్ జిల్లా కేంద్రంలోని చర్చితో పాటు ఏడుపాయల దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించినట్లు పాఠశాల హెచ్ఎం సాయిరెడ్డి తెలిపారు. తాడ్వాయి మండలం సోమారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కృష్ణాజివాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారని ఎంఈవో రామస్వామి తెలిపారు. పాఠశాలలోని గ్రంథాలయం, సైన్స్ బోధన పరికరాలు, డిజిటల్ క్లాసుల నిర్వహణ, బోధన పద్ధతులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సోమారం పాఠశాల హెచ్ఎం రవికాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బీబీపేట్‌లోని తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష ట్రైనింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్ విద్యార్థులు సందర్శించారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్, డిజిటల్ తరగతి గదులు, రోబోటిక్స్, గ్రంథాలయం, సోలార్, వాటర్ ప్లాంట్ తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో అశోక్, ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, పద్మిణి, ఉపాధ్యాయులు విశ్వమోహన్, అరుంధతి, స్వామి, నాగరాజ్, నవీన్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటన చేశారు. ఏడుపాయల వనదుర్గ ఆలయం, మెదక్ చర్చి, వెస్లీ కాలేజ్, పోచారం అభయారణ్యాలు, నిజామాబాద్ చేపల క్షేత్రం, ప్రాజెక్టులను సందర్శించారు. వీరిటి గురించి ఉపాధ్యాయులు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రభాకర్, రాజ్యలక్ష్మి, సుశీల, రామకృష్ణ, రవి, గోపాల్, స్వప్న, నర్సిరెడ్డి, సత్యనారాయణ, గణేశ్, దొడ్ల బాలయ్య పాల్గొన్నారు.

బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి

బాన్సువాడ, మార్చి 27 : బాన్సువాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ర్యాల మోహన్‌రెడ్డి గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మొగులయ్య, కార్యదర్శిగా ఎంఏ ఖలీల్, జాయింట్ సెక్రటరీగా ఎంఏ అజీమ్, అర్షద్, క్యాషియర్ గా సయ్యద్ హైమద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు భూషన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మూర్తి, ఆనంద్ తదితరులు ఉన్నారు.

రూ.7.32 లక్షలకు తైబజార్ వేలం

మాచారెడ్డి, మార్చి 27 : మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ లోని డెయిలీ, వీక్లి మార్కెట్‌కు పంచాయతీ ప్రత్యేకాధికారి భిక్షపతి, ఎంపీవో నాగరాజు ఆధ్వర్యంలో గురువారం తైబజార్ వేలం నిర్వహించారు. రూ.7.32 లక్షలకు గ్రామానికి చెందిన రామావత్ రాజు దక్కించుకున్నాడు. ఈ తైబజార్ వేలం ఏడాది కాలపరిమితి ఉంటుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వాన, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం

మాట్లాడుతూన్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్

బీబీపేట్, మార్చి 27 : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకోవడం లేదని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం కోసం అడ్డగోలు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం కేవలం 9 గంటల కరెంట్ మాత్రమే రైతులకు ఇవ్వడంతో పంట పొలాలు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. ఇకనైనా 11 గంటలు కరెంట్ సరఫరా చేసి పంటలు ఎండిపోకుండా చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి దేవునిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దుర్గయ్య, దొంతుల శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

ఆలయం వద్ద ఏర్పాట్ల పరిశీలన

నాగిరెడ్డిపేట, మార్చి 27: మండల కేంద్రం గోపాల్‌పేటలోని నల్లపోచమ్మ ఆలయంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా చేపడుతున్న పనులను గురువారం సీఐ రవిందర్ నాయక్ పరిశీలించారు. ఎండ్లబండ్లు ప్రదర్శనగా తిరిగే రోడ్డును పరిశీలించారు. ప్రధాన రహదారిపై నిర్మాణ పనులు చేస్తుండడంతో ఇబ్బందులు ఏర్పడుతాయని గుర్తించి బస్టాండ్ సమీపం, చీనూర్ రోడ్డు వద్ద మట్టి వేసి చదును చేసి ఎడ్లబండ్లు తిరిగేందుకు వీలుగా తయారు చేశారు. జాతర ఏర్పాట్లు, బందోబస్తుపై ఆలయ కమిటీ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఎల్టీ రుణాలు సకాలంలో చెల్లించాలి

పెద్ద కొడప్‌గల్ మహాజన సభలో మాట్లాడుతున్న కార్యదర్శి సందీప్

పెద్ద కొడప్‌గల్, మార్చి 27 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన మహాజన సభను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సందీప్ అర్ధ వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఎల్టీ రుణాలు రైతులు ఏకకాలంలో చెల్లిస్తే చక్రవడ్డీపై 40 శాతం, అపరాధ రుసుం 100 శాతం రాయితీ ఉన్నదని, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రుణమాఫీ కాని 800 మంది రైతులకు రుణమాఫీ చేయాలని, జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని తీర్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

01-04-2025, 00:00 గం.ల నుండి భిక్‌నూర్ టోల్ ప్లాజా (కి.మీ.398.695) వద్ద వర్తించు సవరించిన యూజర్ ఫీజు (టోల్) కు సంబంధించి బహిరంగ ప్రకటన

1. ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా గెజిట్ నోటిఫికేషన్ నెం.ఎస్.ఓ.698 (ఇ) తేది 11-02-2025 మరియు ఎన్.హెచ్.ఎ.ఐ. యొక్క 25.03.2025 తేదీనాటి లేఖ ద్వారా ఆమోదం పొందిన యూజర్ ఫీజు రేట్లు అనుసరించి NH44 (గతంలో NH7) యొక్క (అడ్లూర్ ఎల్లారెడ్డి-చేగుంట సెక్షన్) కి.మీ.373.762 నుండి కి.మీ. 425.300 వరకు సెక్షన్ ఉపయోగించుటకు యూజర్ ఫీజు రేట్లు తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాలో భిక్‌నూర్ టోల్ ప్లాజా (చైనేజ్: కి.మీ 398.695 భిక్‌నూర్ గ్రామం సమీపాన) వద్ద 01 ఏప్రిల్ 2025 గం|| 00:00 నుండి సవరించబడుచున్నవి.

వాహనం రకం	(KM398.695) భిక్‌నూర్ ఒకసారి వెళ్ళుటకు రుసుము (రూ.)	ఒకరోజులో తిరుగు ప్రయాణం రుసుము (రూ)	ఒక నెలలో 50 సార్లు ప్రయాణం కొరకు నెలసరి ప్రయాణం రుసుము (రూ)	ప్లాజా ఉన్న జిల్లాలోని నమోదైన కమర్షియల్ వాహనములకు ప్రయాణ రుసుము (రూ)
కారు, జీపు, వ్యాను లేదా తేలికపాటి మోటారు వాహనం	95	145	3,210	50
లైట్ కమర్షియల్ వాహనము, లైట్ గూడ్స్ వాహనము లేదా మిని బస్సు	155	235	5,180	80
బస్సు లేదా ట్రక్కు (టూ యాక్సిల్)	325	490	10,860	165
మూడు యాక్సిల్ కమర్షియల్ వాహనములు	355	535	11,845	180
హెచ్‌సిఎం/ఇఎంవి లేదా ఎమ్ఎవి (4 నుండి 6 యాక్సిల్)	510	765	17,030	255
అతి భారీ (ఓవర్ సైజు వాహనాలు) 7 అంతకుమించి యాక్సిల్స్	620	935	20,730	310

టోల్ ప్లాజా నుండి 20కి.మీ. దూరంలోపు స్థానిక నాన్ కమర్షియల్ వాహనాలకు వర్తించే నెలసరి పాస్‌రేటు రూ.350/- లుగా 2025-2026 సం.కు నిర్ణయించడమైనది. 2.పై తెలిపిన ధరలు వీటికి వర్తించును: కారిడార్ లెంగ్త్ 51.538 కి.మీ. ఇందులో 29.008 కి.మీ రహదారి పొడవు మరియు 22.463 కి.మీ బైపాస్, 0.067 కి.మీ. స్ట్రక్చర్స్ కలిగి వుంది. 3. పైన తెలిపిన టోల్ ప్లాజా నందు ఇవ్వబడిన రాయితీ: (i) అన్ని రకముల ఫాస్టాగ్ వాహనాలకు చెల్లింపు సమయం నుండి 24 గం.లో తిరుగు ప్రయాణం (తగ్గింపు 25%), (ii) అన్ని కేటగిరీల వాహనాల కొరకు చెల్లింపు తేదీ నుండి ఒక నెలలో 50 లేదా అంతకన్నా ఎక్కువ సింగిల్ జర్నీలు (డిస్కౌంట్ 33%), (iii) టోల్ ప్లాజా నుండి 20 కి.మీల పరిధిలో ఉన్న స్థానిక నాన్‌కమర్షియల్ వాహనాల కొరకు ఒక క్యాలెండర్ నెలకు పాస్ రూ.350/- (iv) టోల్ ప్లాజాగల జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనం (నేషనల్ పర్మిట్ కలిగిన వాహనములు మినహాయించి)(50% తగ్గింపు), 4. GSR 950 E ద్వారా 03.12.2010 తేదీనాటి ఫీ రూల్స్ సవరణలో ఇవ్వబడిన మినహాయింపు వాహనాల జాబితా. 5. అనుమతించిన లోడుకు అదనముగా లోడ్ ఉన్నట్టి వాహనం. ఎన్‌హెచ్ ఫీ రూల్స్ 2008 ప్రకారం వర్తించు రుసుము చెల్లించాలి. మరియు జాతీయ రహదారిని ఉపయోగించుకొనుటకు అదనపు లోడ్ తొలగించవలెను. 6. కన్సెషన్ అగ్రిమెంట్ తేది: 18-10-2024 కన్సెషన్ కాలవ్యవధి ప్రారంభం 14-02-2025 నుండి 2045 ముగియునను (కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క నిబంధనను అనుసరించి). 7. ఫీజు నోటిఫికేషన్ తేది: 11.02.2025 గెజిట్ నందు ప్రచురితమైనది.12-02-2025 తేది నాటి ఎన్.హెచ్.ఎ.ఐ. వారి లేఖ నందు కల రివైజ్డ్ రేట్లు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ నందు గల నిబంధనల కొరకు http://nhtis.org వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. 8. ఏదైనా విచారణ మరియు లేదా ఫిర్యాదులు/ సలహాలు ఇచ్చుటకు దిగువ పేరు, చిరునామాను సంప్రదించగలరు.

ప్రతినిధి పేరు	మేనేజర్లు: భిక్‌నూర్ ప్లాజా SH దుర్గాప్రసాద్	IE: SH JV సుబ్బారెడ్డి	PIU OF NHAI: శ్రీ సి.శ్రీనివాస రావు
చిరునామా	మెసర్స్ నార్త్ తెలంగాణ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లి.554/2 గంజాల్ గ్రామం. సోన్ (పో) నిర్మల్ (మం). ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ, టోల్ ప్లాజా-3, గంజాల్ (284 కి.మీ + 975) సర్వే నెం. 553/2 & 554/2 గంజాల్ గ్రామం, సోన (పో) నిర్మల్ (మం) ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ	Ms MSV ఇంటర్నేషనల్ INC, సాయి ఇన్ఫోటెక్ సహకారంతో, ఇం.నెం.13-170/4, శివాలయం ఎదురుగా, NH-44 రోడ్, తూప్రాన్ మండలం, తూప్రాన్, మెదక్-502334	నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, కామారెడ్డి, డో.నెం.3-78/4, 2వ అంతస్తు, ఎస్సార్ పెట్రోల్‌బంక్ వద్ద, కామారెడ్డి జిల్లా. 503111, తెలంగాణ
ఫోన్	7780590709	9490891425	8468-293488

ఎ) గెజిట్ నెం.జిఎస్ఆర్ 298 తేదీ15-05-2020 :- ఫాస్టాగ్ ఫిట్ చేయని వాహనాలు లేదా చెల్లుబాటు లేని ఫాస్టాగ్ కల వాహనాలు ఫీజు ప్లాన్ యొక్క ఫాస్టాగ్ వరుసలో ప్రవేశిస్తే సబ్‌రూల్ (2) ఆఫ్ రూల్ 4 ప్రకారం సదరు కేటగిరికి వర్తించే రేటుకు రెండు రెట్లకు సమానమైన మొత్తము రేటు చెల్లించవలెను.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

●నగదు, వెండి వస్తువులు, ద్విచక్ర వాహనం స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్

లింగంపేట, మార్చి 27: మండలంలోని నల్లమడుగు గ్రామంలో ఎట్టం సిద్ధిరాములు ఇంట్లో ఈ నెల 19న చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్ వెల్లడించారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం సాయంత్రం ఆయన విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన గారబోయిన శ్రీకాంత్ ఈ నెల 19న నల్లమడుగు గ్రామంలోని సిద్ధిరాములు ఇంటికి కూలీ పనికి వెళ్లి అతడి ఇంట్లో నుంచి రూ. 2.30 లక్షల నగదు, 20 తులాల పట్టీలు, సెల్‌ఫోన్‌తో పాటు బైక్ చోరీ చేసి పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. గురువారం విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌హెచ్‌వో ప్రకాశ్ తన సిబ్బందితో కలిసి పోల్కంపేట గ్రామ రహదారి వద్ద శ్రీకాంత్‌ను పట్టుకున్నారు. అదుపులోకి తీసుకుని విచారించగా అతడు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడి నుంచి రూ. 17వేల నగదు, వెండి వస్తువులు, సెల్‌ఫోన్, బైక్ స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాంత్ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. గత ఏడాది ఆగస్టులో చోరీ కేసు, మెదక్ జిల్లా అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు. హత్య కేసులో నిందితుడైన శ్రీకాంత్ సంగారెడ్డి జైలులో శిక్ష అనుభవించి బయటికి వచ్చిన అనంతరం చోరీలకు పాల్పడుతున్నాడు. సదాశివనగర్, లింగంపేట, హైదరాబాద్, కీసర, రాచకొండ, మెదక్ జిల్లా రామాయంపేట, అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ల పరిధిలో శ్రీకాంత్‌పై కేసులు నమోదయ్యాయి. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్‌హెచ్‌వో ప్రకాశ్‌తో పాటు పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు. సమావేశంలో ఎస్‌హెచ్‌వో ప్రకాశ్, పోలీసు సిబ్బంది రమేశ్‌రెడ్డి, కాశాగౌడ్, మదన్, శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కుస్తీ పోటీలు

కుస్తీ పోటీల్లో పాల్గొన్న మల్లయోధులు

లింగంపేట, మార్చి 27: మండలంలోని బోనాల్ గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన కుస్తీ పోటీలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుస్వామి ఆలయ ఉత్సవాల సందర్భంగా కుస్తీ పోటీలు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కొబ్బరికాయ నుంచి వెండి కడియం కుస్తీ వరకు పోటీలు నిర్వహించామన్నారు. చివరి కుస్తీలో విజేతకు రెండు తులాల వెండి కడియం అందించినట్లు చెప్పారు. పోటీలు తిలకించడానికి బోనాల్, బోనాల్‌తండా, మెంగారం గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చారన్నారు.

ప్రభుత్వ దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

బిచ్కుంద, మార్చి 27 : మండల కేంద్రంలలోని ప్రభుత్వ ఏరియా దవాఖానను కాయకల్ప బృందం సభ్యులు గురువారం సందర్శించారు. దవాఖాన మొత్తం కలియ తిరిగారు. ల్యాబ్, రోగులకు అందుతున్న సౌకర్యాలు, మందులు, నిర్వహణ, పరిశుభ్రత, దివ్యాంగులు దవాఖానకు వచ్చేందుకు కల్పించిన సౌకర్యాలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రేడ్ వన్ నర్సింగ్ సూపరింటెండెంట్ శోభ, ఐసీఎన్ సరిత, కాయకల్ప ఫీల్డ్ అసిస్టెంట్ డాక్టర్ సుమంత్, శానిటరీ సూపర్‌వైజర్ శాంతీశ్వర్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కాళీదాస్, డాక్టర్ భరత్, హెడ్‌నర్స్ సరిత, ప్రియాంక, మోయిన్ సిబ్బంది పాల్గొన్నారు.

కొలతలు సక్రమంగా సేకరించాలి

లింగంపేట, మార్చి 27: ఉపాధి హామీ పథకంలో కూలీలు చేస్తున్న పనులకు సంబంధించి కొలతలు సక్రమంగా సేకరించాలని ఎంపీడీవో నరేశ్ మేట్లకు సూచించారు. మండలంలోని బాయంపల్లి గ్రామంలో చేపడుతున్న ఫిష్ ఫాండ్ నిర్మాణ పనులను ఎంపీడీవో గురువారం పరిశీలించి మాట్లాడారు. కొలతలు సక్రమంగా నిర్వహించని కారణంగా కూలీలు నష్టపోవాల్సి వస్తున్నదన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

లింగంపేట, మార్చి 27: మండలంలోని రాంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను తండావాసులు గురువారం ప్రారంభించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో తండాలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

వెల్లుట్లపేట గ్రామంలో..

ఎల్లారెడ్డిరూరల్, మార్చి 27: మండలంలోని వెల్లుట్లపేటలో సీసీ రోడ్డు పనులను అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాశ్, గ్రామకార్యదర్శి ప్రసాద్, నాయకులు సాయిబాబా, గోపి, శంకర్, కిషన్, హన్మాండ్లు, రాములు,మోహన్ పాల్గొన్నారు.

బాబుల్‌గావ్ గ్రామంలో..

పెద్దకొడప్‌గల్, మార్చి 27 : మండలంలోని బాబుల్‌గావ్‌లో నాయకులు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడారు.

బస్టాండ్‌ను పరిశీలించిన ఆర్ఎం

మద్నూర్, మార్చి 27: మండలకేంద్రంలోని బస్టాండ్‌ను నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న గురువారం పరిశీలించారు. ప్రతి బస్సు బస్టాండ్‌లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బాన్సువాడ డిపో మేనేజర్ సరితాదేవికి సూచించారు.

బోరును పరిశీలించిన కమిషనర్

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 27: పట్టణంలోని పద్మశాలీ భవన్ వద్ద వృథాగా ఉన్న బోరును మున్సిపల్ కమిషనర్ మహేశ్‌కుమార్ గురువారం పరిశీలించారు. స్థానిక వైశ్యభవన్ వద్ద ఉన్న హ్యాండ్‌బోరు, పద్మశాలీభవన్ వద్ద ఉన్న మరో బోరు వృథాగా ఉండి.. వాటి పరిధిలోని పలు వార్డుల్లో తాగునీటి సమస్య వచ్చే అవకాశముండడంతో మున్సిపల్ కమిషనర్ వాటిని పరిశీలించారు. హ్యాండ్‌పంపును ఏర్పాటుచేసి బోరును వాడకంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 27: లింగారెడ్డిపేట్ పాఠశాలలో గ్రామానికి చెందిన నర్ల రాజు, అఖిల దంపతులు గురువారం తమ కుమారుడు మహన్స్ మొదటి జన్మదినాన్ని విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు.

'గ్రామస్తులు సహకరిస్తేనే.. ఇసుకకు అనుమతులు'

గోలిలింగాల గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

నాగిరెడ్డిపేట, మార్చి 27: మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు గ్రామస్తులందరూ సహకరిస్తేనే ఇసుక అనుమతులు ఇస్తామని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోలిలింగాల గ్రామ శివారులో మంజీరావాగు నుంచి ఇసుకకు అనుమతులు ఇవ్వడంతో కొందరు రైతులు అడ్డుకున్నారు. పంట నష్టం వాటిల్లుతున్నదని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. దీంతో గురువారం ఆయన గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. పంటలు ఉన్న రైతులు వాగునుంచి ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వవద్దని చెప్పడంతో గ్రామంలోని ట్రాక్టర్ యజమానులు గొడవకు దిగారు. తహసీల్దార్ సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. అనుమతులు ఇస్తున్నారు, కాని వాగు వద్ద రెవెన్యూ అధికారులు ఎవరూ ఉండకపోవడంతో ఇష్టానుసారంగా ఇసుక తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అధికారులు ఉండి వాగు నుంచి ఇసుకను తరలించాలన్నారు. గ్రామంలో ఇంటి అవసరాలకు ఒక ట్రిప్పు ఇసుక ఇవ్వని అధికారులు ఇప్పుడు అధికార పనులకు ఎలా అనుమతి ఇస్తారని, వారికి ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందా లేదా అంటూ ప్రశ్నించారు. కలెక్టర్ ఆదేశాల మేరకే తాము అనుమతులు ఇస్తున్నామని అధికారులు సమాధానం ఇవ్వడంతో ఇంటి నిర్మాణాలకు సైతం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ట్రాక్టర్ ట్రిప్పునకు గ్రామ పంచాయతీకి రూ.200 చెల్లించాలని కోరారు. అనుమతులు ఇస్తే రెవెన్యూ సిబ్బందిని ఏర్పాటు చేసి ఇసుకను తరలిస్తామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక చౌర్యానికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ మహ్మద్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు, గ్రామ కార్యదర్శి సంతోష్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, KUNDETI BHULATHA D/o. KUNDETI MOHAN (Old name) H.No. 4-26, Ramannapet (Vill), Velpur (M), Nizamabad (Dist) has been Changed my Surname/ Name BOMMA ROHINI W/o. BOMMA KRANTHI KUMAR (New Surname/name)

NTZ - 338421

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.